# రససిద్ధి

నిడదవోలు మాలతి



రాజారావుకి ఆ రోజు చిరాగ్గా తెల్లవారింది.

అప్పటికి ఇరవై రోజుల క్రితం మామూలుగా తెల్లవారిన ఓ రోజు కాలేజీలో మామూలుగా పొద్దుపోలేదు. ఓ కుర్ర లెక్చెరర్‌కీ తనకు ఘర్షణ జరిగింది. అసలు సంగతి ఎవరికీ అంతుబట్టలేదు. కానీ పిల్లలంతా హోలోమని వీధిన బడ్డారు.

సమ్మె ప్రారంభమయింది. పిల్లలందరూ పుస్తకాలు మూలపడేసి బాకాలు, బానర్లు పట్టుకుని తిరగడం మొదలు పెట్టారు. ఎక్కడ చూసినా డౌన్ డౌను. నిరంకుశత్వం నశించాలి, కామేశ్వరరావుని తొలగించాలి, విద్యార్థుల న్యాయమైన కోర్కెని మన్నించాలి....గా ఉంది వ్యవహారం.

విద్యార్థులలో ఉద్రిక్తత హెచ్చుగానే ఉన్నా పరిస్థితి ప్రశాంతంగానే ఉందని అభిజ్ఞ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి, ఇవి లోపల్లోపల ఉడుకుతున్న లావా కాదనీ. పైమిస్తే చల్లారిపోయే చిటుకుల మంట అనీ చూస్తూ వూరుకున్నారు అధిష్ఠాన వర్గంవారు.

సమ్మె కారణం చాలా మందికి తెలీదు. తెలిసిన కొది మందీ పది రోజులయే సరికి మరిచిపోయారు. ఊరేగింపులూ నిరసన ప్రదర్శనలూ నీరుగారిపోయేయి. చాలామంది వాళ్ళవాళ్ళ వూళ్ళకెళ్ళిపోయేరు. ఉన్నవాళ్ళు పేకాటల్లోకి, పచ్చీసుల్లోకి దిగేరు. ఎవరు ఎవరి కెదురు పడినా "ఎందుకొచ్చిన సంత" అన్న మొహాల్తో మూకావంగానే ప్రశ్నించుకుంటున్నారు. తెల్లార్తే ఎలా పొద్దుపోతుందన్న బెంగ ప్రతివాడి మొహమ్మీదా అచ్చు గుద్దినట్టు అవుపిస్తోంది.

రాజారావు చిరాగ్గా లేచాడు. న్యూస్ పేపర్తోనూ, ట్రాన్సిస్టర్‌తోనూ మధ్యాహ్నం వరకూ లాక్కొచ్చినా ఆ పైన కాలం మొండికేసి కదలడం

మానేసింది. మ్యాట్నీకి పోదాం అన్నా అప్పటికే పున్నవన్నీ. రెండేస్సార్లు చూడ్డం అయిపోయింది. రామకృష్ణ రూంకెళ్తే రమ్మీ ఆడొచ్చు. అది పూరికా చివర్నుంది. కానియ్ కాలం గడపడం కదా కావల్సింది. బ్రిడ్జిమీదుగా నడచివెళ్తే అది కొంత కలిసివస్తుంది. ఈ వూళ్ళో బ్రిడ్జిపడిన తర్వాత చాలామంది కుర్రకారుకి అదే పార్కూ, బీ చీ, నాటకం, టౌన్‌హాలూ అన్నీ అయిపోయింది. ఇటు జార్జిపేట, అటు రామనగర్, పాతూరు నుంచి నడిచిరావడం, బ్రిడ్జి నడిబొడ్డున నిలబడి వచ్చేపోయే జనాన్ని జనానాని చూస్తూ, వీలయితే ఈలలేస్తూ, నడుస్తున్న చరిత్రహీనుల్ని అవహేళన చేస్తూ తమ కాలక్షేపం జరుపుకోవడం చేస్తుంటారు. ఈ మధ్యనే అలా నిలబడం కూడా మరీబోర్‌గానే ఉంటోంది. కారణం ఆడపిల్లల కాలేజీ వూరిచివర్న కట్టేసి. పక్కనో పెదహాసల్ కట్టేసి వూళ్ళోవున్న సాధేతిస్ సారసాక్షుల కోసం బస్సులు రన్‌చేయడం, దాంతో ఓవర్‌బ్రిడ్జి అమావాస్య ముందు ద్వాదశి చంద్రుడిలా ఒకటి రెండు కళలలో వెలవెల బోతూంది.

రాజారావ్ ఆలోచిస్తూ రామకృష్ణరూమ్ చేరుకున్నాడు. రామకృష్ణ లేడు. టైము చూసే మూడయింది. వెనుదిరిగి గంట స్తంభం దగ్గిరకొచ్చేసరికి కాఫీ తాగుదాం అనిపించింది. అలాగైనా ఓ పావుగంట గడుస్తుందికదా అనిపించింది. కాఫీతాగి సిగరెట్ వెలిగించి నాలుగురోడ్ల కూడలిలో నిలబడి మళ్ళీ ఎటు వెళ్ళడంవా అని ఆలోచిస్తుంటే జనార్దనం జ్ఞాపకంవచ్చేడు. తమ వూరివాడే. కొత్తగా కాలేజీలోచేరాడు. కాని పాతూరు వెళ్ళాలి. కానియ్ చూదాం. రాజారావు పాతూరువేపు నడక సాగించేడు. జనార్దనం రూము చేరేసరికి నాలుగయింది. అతనూ లేడు.

"సినివారాలు చేస్తున్నాడు కదండీ. టిక్కెట్లు దొరకదేమోనని ముందే వెళ్ళిపోయాడు" అన్నాడు అతని రూమ్మేటు.

"సినివారం ఏమిటి?" అడిగేడు రాజారావు. తనకి తెలీని కాలేజీ వ్రతాలు కూడా ఉన్నందుకు రవంత అక్కజపడుతూ.

"కొత్తగా ప్రారంభించాంలెండి. కాలేజీలో అడుగు పెడుతూనే ఈ వ్రతం పట్టిస్తాం. దీని ప్రకారం సోమవారంనుంచి శనివారం వరకూ క్రమంతప్పకుండా రోజుకొక సినిమా— ముఖ్యంగా కొత్త రిలీజు తప్పనిసరిగా చూడడం — ఆదివారం మేట్నీతో మొదలుపెట్టి మూడాటలు చూసి ఉద్యాపన చేసుకోవడం. ఆ తర్వాత తాను ఏ అభిమాన సంఘంలో చేరతాడో నిర్ణయించుకొని యథాశక్తి మూడో అయిదో టిక్కెట్లు పెట్టి ఆ సంఘ సభ్యులకి వాయినాలు యిచ్చుకుంటాడు. దీనికే కలియుగంలో సినివారవ్రతమని పేరు" అన్నాడు తొల్లి నారదులవారి భావభావాలతో.

రాజారావు తన జూనియర్ల తెలివితేటలకి అప్రతిభుడై అక్కడ్నుంచి బయటపడ్డాడు. మరి కొంతసేపు అలా తిరిగితిరిగి రైల్వేస్టేషన్ చేరుకున్నాడు. బెంగుళూరు నుంచి వచ్చేవాళ్లూ, బెంగుళూరువైపు వెళ్ళేవాళ్ళు వెళిపోయేసరికి వాచీ చూసుకుంటే యింకా ఆరున్నరే అయింది. అవతల లైనులో గూడ్సు ఆంధ్ర నాయకుల్లా ముందుకీ, వెనక్కీ కదలడం కనిపిస్తోంది కాని స్టేషను వదిలే సూచన ల్లేవు.

ప్లాట్‌ఫారం అతని ఆశయాల్లాగే బోసిగా వుంది.

ఇప్పుడేం చేయాలో తెలీలేదు.

ఇదే అమెరికాలో అయితే హిప్పీల్లా మారతారు అనుకున్నాడు.

బ్రిటన్‌లో అయితే తోటవనో, పాకీవనో మొదలెడతారు కాబోలు.

కొరియాలోనో, చైనాలో అయితే కత్తుల్నూరుకుంటూనో తుపాకులు తుడుచుకుంటూనో ఉంటారు కాబోలు.

భారత దేశపు జాతీయ పక్షి నెమలి.

జాతీయ మృగం సింహం.

జాతీయ క్రీడ హాకీ.

జాతీయ కాలక్షేపం ........?

దిక్కులు చూస్తున్న రాజారావుకి ఎక్కడ్నుంచో పాట వినిపించింది.

మునిసిపల్ స్కూల్ ఆవరణలో సంగీత కచేరి జరుగుతోంది.

రాజారావు అటువైపు నడక సాగించేడు.

ఏ విశాఖలోనో, మద్రాసులోనో, అయితే పదిహేనూ, ఇరవై, నూరు నూటయాభై టిక్కెట్లు పెటి అమ్మజూపే సంగీతం రాయలసీమలో ఉచితంగా పంచి పెట్టబడుతోంది.

రాజారావు సంగీతజ్ఞుడు కాడు.

సంగీతప్రియుడూ కాడు.

[34వ పేజీ చూడండి]


## బ్రహ్మాండమైన పాప్యులారిటీ పోటీ

### ఎంట్రీ ఫీజులేదు—మీరు బహుమతి గెలుపొందగలరు.

సహాయము కొరకు 54 మొత్తముగల నమూనా

| | | | |
|---|---|---|---|
| 10 | 13 | 16 | 15 |
| 17 | 14 | 11 | 12 |
| 19 | 20 | 9 | 6 |
| 8 | 7 | 18 | 21 |

మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటరు లేక టెలివిజన్ పెట్టె. రెండవ బహుమతి : ఒక టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. మూడవ బహుమతి : (100) టోయో జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టరు ధర : రు.275/-లో ప్రతి. ప్రతికుటుంబమునకు

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

కావలసిన జీవితకాలపు బహుమతి. 7 (ఏడు) నుంచి 22 (ఇరువదిరెండు) వరకుగల అంకెలను పై ఖాళీ గడులలో నిలువుగా, అడ్డముగా అయి మూలగా ఎటుకూడినా మొత్తం 58 (ఏభైఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఎంట్రీలకు సాదా కాగితము ఉపయోగించాలి.

**ఆఖరి పోస్టింగ్ తేదీ : 15-8-73   ఫలితం తేదీ : 17-8-73**

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము కాయమనది చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీలయొక్క వ్రశమమును అఫిషియల్ సీలు సొల్యూషన్‌తో వరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (3) నగదుగా బహుమతి ఇవ్వబడదు. (4) మొదటి బహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి : (1) పై మూడు అడ్డగడులు సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (6) మూడవ బహుమతి (100) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా పంక్తితోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు వనరు బహుమతులు పొందుటకు పోస్టేజి ప్యాకింగ్ ల పెన్స్ ఫీజు చెల్లించవలయును (8) ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపి (9) కటింగ్ లేక నిబంధనల కాపీని పత్రికలో అనుసారం ఉంచుకోండి

**JAPAN AGENCIES (WAJ-58) P. O Box No 1194 DELHI-6**

# రస సిద్ధి

(31వ పేజీ తరువాయి)

కనీసం సంగీతాభిమాని కూడా కాదు.

ఆ ఆవరణలో అడుగుపెడుతున్నపుడు అతడి అభిప్రాయం ఒక్కటే — "ఇంత మంది జనం ఇలా ఇక్కడ పోగయేరు కదా, వీళ్ళందరికీ నిజంగా సంగీతంలో స్వారస్యం తెలిసే వచ్చేరా?"

నాలాగే కాలం గడవక వచ్చేరా?

మరో ఫ్రెండో, తల్లో, చెల్లోలాక్కొస్తేవచ్చేరా?

పాడే మనిషిని చూదాం అని వచ్చేరా?

రాజారావు ఓ వారగా నిలబడి కొత్తగా ఉద్యోగంలో చేరిన జర్నలిస్టులా జనాన్ని పరిశీలించ సాగేడు.

చాలా రోజులుగా కనపడని వాళ్ళు, ఆడవాళ్ళు, వాళ్ళతో వాళ్ళ తాలూకు పిల్లలూ, కాలేజీ గరల్స్ కాలేజీ బాయిస్, పెద్దవాళ్ళు, చిన్నవాళ్ళు అరవ్వాళ్ళు, సింధీవాళ్ళు, వార్తా పత్రికలవాళ్ళు, వర్తక శ్రేష్ఠులూ చదువురాని వాళ్ళు, చదివే ఉద్దేశ్యం లేనివాళ్లూ, సదా సినిమాలకెళ్లే వాళ్లూ ఎప్పుడూ సినిమాల కెళ్ళనివాళ్ళు,— వీళ్ళంతా నిజంగా లేక హరికథ అనుకుని వచ్చేరా?

తలలుమాత్రం గంగడోలులాగా వూగుతున్నాయి.

"వ్చ్".

రాజారావు పులిక్కిపడ్డాడు. తనచెవిదగ్గర "వ్చ్" చరిచిన అమ్మాయి అతన్ని దూసుకుని నాలుగడుగులు వేసి ఆ పక్కనున్న అమ్మాయిని అడుగుతోంది, "ఇదేనా "మొదలు"

కాదంటే, ముందుఏంపాడిందనిఅడిగింది

రంగంమీద జానెడు జరీ అంచున్న ఎరుపు పటుచీరె కటుకుని కంచి కామాక్షి దేవిలా ఆసీనురాలయివున్న గాయకురాలి మొహం ఫొటోజెనిగ్గానే ఉంది.

తాంబూలమో, లిప్‌స్టిక్కో స్పష్టంగా తెలీడంలేదుకాని పూలు సగం చాలు అని పిస్తోంది.

తాళంవేస్తున్న చేతిమీద వజ్రం కాబోలు బాగా మెరుస్తోంది. కుడివేపు కూర్చున్న మృదంగ వాద్యగాడు మరీ కుర్రకుంకలా వున్నాడు. ఆ వాయింపుకి నిప్పులమీద కూర్చున్నట్టు మెలికలు తిరిగిపోతున్నాడు. కాని మొహమ్మీద చిరునవ్వు చెక్కుచెదర లేదు.

అలా దరహాసంతో వాయించాలని రూలు కాబోలు....

మధ్యమధ్య ఆవిడ కూడా అతనివేపు చూసి అప్రూవింగా తలూపుతోంది...

ఎడమవేపున్న బట్టతల మనిషి వాయులీన విద్వాంసుడులాకాక ఏ కుందేలు పిల్లనో చిత్రహింస చేస్తున్న భల్లూకంలా అవుపిస్తున్నాడు. కమానుతో తన భూభాగాన్ని పరిరక్షించుకుంటున్న సైనికుడిలా విజృంభిస్తున్నాడు.

అతను ఎడమవైపుకాక కుడివైపు కూర్చుని వుంటే ఏమవుతుంది? అసలు అతను తెరవెనుక కూర్చుని వాయించ వచ్చునే? కాని ఆ గాయనీమణి మటుకు మృదంగిసు వేపు చూచినంత ప్రసన్నంగానూ వైయిలనిస్టు వేపుకూడా చూస్తోంది. వైలిన్ కూడా అంత బాగానూ వాయిస్తున్నాడో, ఆవిడ నిష్పాక్షిక మని నిరూపించుకుంటోందో తెలియడం ఎలాగో తెలీకుండా వుంది.

ఆ గాయని జుట్టు ముడికీ, వైలిన్ బట్టతలకీ మధ్య నేనూవున్నాను స్మీ అని గుర్తు చేస్తూ మొహం ముందుకు పెట్టి మోర్సింగ్ వాయిస్తున్న వాడు మరీ గింజపట్టని పింజలా ఉన్నాడు.

నూరు కాండిల్‌వాట్ బల్బులు ఆరుపెట్టి చూసినా మీసాలు మొలిచిన ఛాయలు కనిపించవ్.

తనకి ఇరవై నడుస్తున్నా సరిగమలే తెలీసీ హాఫ్‌ప్యాంట్ దాటని ఈ బాలునికీ మోర్సింగ్ ఎలావచ్చింది....

అదొక వింతగా వుంటుందని స్టేజి ఎక్కించం చెయ్యలేదు కదా?!

పదిమందితో కలవని కొందరు స్టేజి దగరగా కూచుంటే గోలబాబూ అనుకుంటూ గుంపులుగా దూరంగా అండమాన్స్ నికోబారుల్లాకూర్చుని రాజకీయాలు చర్చించుకుంటున్నారు.

"ఏంవిటో డల్‌ల్‌ల్....గా ఉంది"— అంది ఓ పిల్ల ఆవారం నేర్చుకున్న రంగవల్లి ఇసకలో దిద్దుతూ.

"ఆవిడ ఇంకా ఫామ్‌లోకి రాలేదు" — అంది మరో చిన్నది.

"కప్పనో, కాక్రోచ్‌నో కోసినట్టు అదే పాట అన్ని సంవత్సరాలుగా పాడుతుంటే మెకానికల్ ప్రెసిషన్ ఎందుకు రాదూ?" అని ప్రశ్నిస్తోంది ఒక జూఆలజీ లెక్చరరు కాబోలు.

"అబ్బ మాటాడకు."

ఆ కసురుకి రాజారావు పులిక్కిపడ్డాడు.


"శ్రీ రఘుకుల మందు బుట్టి.... అయ్యే వరకూ ఎవరైనా కిక్కురుమంటే చంపేస్తాను"—ఇంచుమించు నాయకురాలిలా కనిపించే నారీమణి ఆంక్ష వేసింది.

"ఈపాట అద్భుతంగా ఉంటుంది. ఇది విని చూస్తాను" అనుకున్నాడు రాజారావు.

గుడ్స్ కాబోలు రెండు నిముషాలు గుక్కపట్టి కేకపెట్టి ఊసరవెల్లిలా సాగిపోయింది.

"....వీడెర.... ఆరామ మందు మునుల...." ఎంతశ్రద్ధగా విన్నా మాటలు స్పష్టంగా తెలీడంలేదు. కుడివేపు గుంపులోంచి కిసుక్కుమని నవ్వు. గుప్పిళ్ళతో ఇసుక తీసుకుని విసురుకుంటున్న అరటిక్కెట్లూ. అల్లరి చెయ్యకండిరా వెధవల్లారా' అంటూ ఓ మోస్తరు పైస్థాయిలోనే అరుస్తున్న పెద్దవాళ్ళూ....

రాజారావుకి అయోమయంగా ఉంది.



నిజంగా తాను అర్థం చేసుకోలేకుండా ఉన్నాడా?

ఆవిడ హృద్యంగా పాడడంలేదా?

ఆవిడ "ఫామ్" లోకి వచ్చిందా? లేదా?

"శ్రీ రఘుకుల మందు" పూర్తిచేసి, తన ముందున్న కప్పులోది ఓ మారు చప్పరించి ఆలాపన ప్రారంభించింది.

ఆ కప్పులోది మంచినీళ్ళా? కాఫీనా?

"సురలు సేవించునది."

"ఏఁవిటీ? నిజంగానే?

"నిజం"

"నీకెలా తెలుసు?"

"మా అన్నయ్య చెప్పాడు ఆవిడ స్టేజిమీద పుంచమని కార్యదర్శితో చెప్పిందిట..."

"పోనిద్దూ గొడవ. పాట వినడానికొచ్చేవా ఆవిడ అలవాట్లు చర్చించడానికొచ్చేవా?

"అహఁ ఆ మాధురీ మహిమ ఎలా కలిగిందో వివరిస్తున్నానంతే"

రాజారావు ప్రయత్నంమీద ఆ సంభాషణ నుంచి దృష్టి మళ్ళించేడు ముందువరసలో అధీన రేఖకి అటువైపున ఉన్న ఒక నడి వయసావిడ ఇటున్న కొడుకుని పిలిచి "మోహనరాగం" అంది

అలా అంతమందిలో తనని అలా పిలిచినందుకు ఆ అబ్బాయి మొహం చిటించుకుని అవునే అన్నట్టు తల ఎగరేశాడు కమ్మెచ్చులో పెట్టి సాగతీసినట్టు చెస్ ఎక్స్పేనర్‌తో ఎక్సెర్సైజ్ చేసినట్టు ఆలాపన సాగిపోతూంది మందర స్థాయితో ప్రారంభించి ఆవృతాలుగా పై స్థాయిల్లోకి విస్తరిస్తుంటే ఎవరో చెయ్యిపట్టుకుని పైకె


પ્રવેશ સૂચના

**ADMISSION NOTIFICATION**

(FOR ALL ENGINEERING DIPLOMAS & DEGREES)
RECOGNISED
BY
GOVERNMENT OF INDIA, INDIAN UNION STATES & ALSO FROM U. P. S. C.

પ્રવેશ સૂચના

(For Employed & Unemployed) (FOR BOYS & GIRLS) (By Post & Inperson)

ADMISSIONS ARE GOING ON FOR LIMITED SEATS FOR THE FOLLOWING ENGINEERING,
Courses Recognised By Government of India, U. P. S. C. & Indian Union States.

1. A.M.I.E (Graduateship) — (India). STUDENTSHIP, SECTION-"A" & "B" in Civil, Electrical, Mechanical, CHEMICAL, Mining, Metallurgical, ELECTRONICS & Telecommunication Engineering.
2. A.M.I.T.E. (Graduateship) — (India) STUDENTSHIP, SECTION-"A", & "B" in TELECOMMUNICATION ENGINEERING. (I.T.E).
3. A.M.AE.S. (Graduateship) — (India) PART-I.II. & III in All BRANCHES of AERONAUTICAL ENGINEERING.
4. I.E.R.E. (Graduateship) — (U.K.) PART-I & II of ELECTRONICS & RADIO ENGINEERING.
5. A.M.I.I.CH.E. (Graduateship) — (India) STUDENTSHIP, PART I & II in CHEMICAL ENGINEERING of Indian Institution of Chemical Engineers (India).
6. A.M.E.I. (Graduateship) — AIRCRAFT MAINTENANCE ENGINEERS LICENCE EXAMINATION of GOVERNMENT OF INDIA CIVIL AVIATION DEPARTMENT.
7. A.M.I.I.M. (Graduateship) — (India), Part-I & II in METALLURGY ENGINEERING.
8. GRADUATESHIP COURSE - (Part-I & II) TEXTILE ENGINEERING of Textile Institute of U. K.

Note: All Graduateship Courses (i. e. from 1 to 8) are Recognised by the GOVERNMENT OF INDIA, U.P.S.C. and INDIAN UNION STATES as EQUIVALENT to B. E. or B. Sc. (Engineering) or B. Tech. Engineering Degree.

9. A.M.I.A.E. (Graduateship) — (India) Studentship Section "A", & "B" in AUTOMOBILE ENGINEERING.
10. A.M.I.M.I. — (India) Diploma Standard in Automobile Engineering (Part-"A" "B" and "C")

Note: Studentship Can be arranged through this Institute in all Cases.

11. ELECTRICAL ENGINEERING DIPLOMA of City & Guilds (London), Recognised by Government of India, and All Indian Union States.
12. GOVERNMENT OF INDIA Radio Officer's Course (C.O.P. IInd Class).
13. DIPLOMA COURSE IN REFRIGERATION.
14. DIPLOMA COURSE IN AIR-CONDITIONING.
15. DIPLOMA COURSES in Mechanical, Automobile, Radio & TV. & ELECTRONICS (D.E R E.) of City and Guilds (London).

BUSINESS MANAGEMENT COURSES.
1. GRADUATESHIP :- A.M.I B. M. (India) Part "A" & "B".
2. DIPLOMA :- A. I. B. M. (India).

NOTE :- POSTAL COACHING IS OFFERED FOR ALL ABOVE COURSES and this Institute has an EXCELLENT ARRANGEMENTS FOR POSTAL STUDENTS.

ADMISSION QUALIFICATION :- Matric or SSC or PUC or B Sc or Diploma Holder with any subjects.

NOTE - FOR NON-MATRIC or FAILED SSC :- Failed SSC or 8th Class passed students can join in RADIO OFFICERS COURSE or A.M. I. M. I. (India) i. e. (Automobile Standard Diploma) or Diploma in AIR-CONDITIONING & REFRIGERATION.

FACILITIES AVAILABLE :- Regular MORNING/EVENING classes for UNEMPLOYED, EMPLOYED & SHIFTWISE students. (Rotational shift candidates can join according to their shifts) Full Technical Library, HOSTEL FOR OUTSIDERS, QUALIFIED EXPERIENCED STAFF & Modern Methods of Teaching

" SEATS LIMITED IN EVERY COURSE "

OFFICE HOURS :- MORNING :- 9-00 a. m. to 2-00. p. m. & EVENING :- 4.00. p. m. to 8.00. p. m.
(SUNDAY MORNING ONLY :- 9.00 a. m. to 1.30 p. m.).

"(STUDENTS FROM ALL OVER INDIA AND ABROAD ARE ON ROLLS)"

FULL DETAILED PROSPECTUS WITH ADMISSION FORM COSTS Rs. 3-00 at Institute counter- (i. e. by CASH) and Rs. 4-00 by MONEY ORDER ONLY. " PRINCIPAL "

"(THIS IS ONE OF THE OLDEST & BEST INSTITUTIONS IN INDIA)"

**INSTITUTE OF ENGINEERING TECHNOLOGY**

43, GOYA GATE SOCIETY, R. V. DESAI ROAD.
(PRATAP NAGAR ROAD) OPP-SHREE MAHAVIR JAIN VIDHYALAY,
BARODA - 4 (GUJARAT STATE) (INDIA).

# సుభాషితాలు

కాలం చాలా విలువైనది. అంత విలువైన కాలాన్ని ఏ పని లేకుండా. కేవలం షికార్లుకొట్టడంతో వ్యర్థపరచే మూర్ఖుణ్ణి నేను హృదయ పూర్వకంగా ద్వేషిస్తాను.

* * *

విద్యాలయాలలో నేర్చుకోవలసినది చదువు సంధ్యలు మాత్రమే కాదు. పెద్దలపట్ల వినయ విధేయతలు మానవుడిలో విద్య లేకపోవం కంటె విధేయత లేకపోవడం పెద్ద లోపం.

* * *

మూర్ఖుడితో సంభాషణ ఎప్పుడూ పెట్టుకోవద్దు మూర్ఖునితో సంభాషణ సంభాషణే కాదు. దానివలన ఫలితం శూన్యం. అది వీకూ ఆనందాన్నియ్యదు. అతనికీ ఆనందాన్నియ్యదు.

* * *

అబద్ధమాడడం కంటె పెద్ద నేరం మరొకటి లేదు. అంతకంటె నీచమైనది. హాస్యాస్పదమైన అలవాటు వేరొకటి ఉండదు దుర్మార్గం వలననో. గర్వం వలననో. పిరికితనం వల్లనో అబద్ధాలాడవలసి వస్తుంది. అయితే అబద్ధాలాడడంవల్ల ఉపయోగం మాత్రం ఏదీ ఉండదని నా విశ్వాసం. నిజం బయటపడకపోదుకదా!

* * *

నిజమయిన స్నేహం ఏర్పడేందుకు చాలా కాలం పడుతుంది. కాటాకు మంటలా క్షణంలో ఏర్పడే స్నేహాలు క్షణంలోనే చల్లబడిపోతాయి.

* * *

ఇతరలు మనపట్ల ఎలా ప్రవర్తించాలని మనం కోరుకుంటామో మనం ఇతరులపట్ల అలాగే ప్రవర్తించాలి. ఇతరులను ఆనందింపచేసేందుకు దీనిని మించిన మార్గం మరేదీ లేదు.

* * *

క్షణాలు. నిముషాలు. వ్యర్థంగా దొర్లకుండా కాపాడుకోగలిగితే సంవత్సరాలను వ్యర్థం కాకుండా కాపాడుకొన్నట్లే.

* * *

నలుగురితో మాట్లాడుతున్నప్పుడు కథలు చెప్పటమంత విసుగు పుట్టించే అలవాటు ఇంకేదీ వుండదు.

* * *

లోపాన్ని నిజాయతీగా ఒప్పుకొనేవారిని వదిలేయాలి—గేలిచేయడం పశు స్వభావం.

* *

మూలం :

ఎర్ల్ ఆఫ్ ఛెస్టర్‌ఫీల్డ్

సేకరణ :

మల్లాది హనుమంతరావు

## రస సిద్ధి

నడిపించుకు పోతున్నట్టుంది. వైలినిస్టు ఆవిడని అనుసరించికాక పోటీ పడి వాయిస్తున్నట్టు వాయించేస్తున్నాడు ఆ సంగీతం వింటుంటె అతని మొహం ఫోటోజనిక్‌గా లేదన్న సంగతి గుర్తురాదు.

"ఏమండీ ? అది మోహనా? కల్యాణా?" అనడిగింది ఓ పదేళ్ళ పిల్ల రాజారావు షర్టు పట్టుకు లాగి. ఆ పిల్ల అడుగుతున్నది రాగం అని. చెప్పినవి రెండూ రాగాల పేర్లనీ, రాజారావు గ్రహించేడు కాని తనకి సంగీతం సంగతి బొత్తిగా తెలీదని చెప్పడానికి చాలా అవస్థ పడ్డాడు. ఆలాపన అయిపోయింది కాబోలు. ఎవరురా..."

"నేఁ చెప్పలే. అది మోహనే"— అంది ఆ పిల్లే మళ్ళీ. అక్కడ్నుంచి కదలకుండా.

ఎప్పుడు ఎవరికి చెప్పిందో రాజారావుకి అర్థం కాలేదు. కాని మోహనరాగం ఇలా వుంటుందని గుర్తుపెట్టుకోడానికి నిశ్చయించుకున్నాడు.

"ఎవరురా ....నిను వినా— ....గతీ. మా....కు...." పిల్లల గోల చాలామటుకు తగ్గిపోయింది. చాలామంది తాళంవేస్తూ తల ఊపుతున్నారు.

"నవరక్షక....ఆ....ఆ.... నిత్యోత్సవ నవరక్షక...."

"మీరు తాళం తప్పు వేస్తున్నారండీ."— మళ్ళీ ఆ పిల్లే.

రాజారావు గ్రహించనే లేదు తన వేళ్ళలయ కనుగుణంగా కదుల్తున్నాయని. ఆ పిల్లమీద కోపం వచ్చింది. నువ్వేం నాకు చెప్పక్కర్లేదు అని కసురుకోబోయేడు.

ఆ అమ్మాయి అమాయకపు పాపాయి నవ్వుతో, "ఆదితాళంవెయ్యాలండీ" అంది.

రాజారావుకూడా చిన్న నవ్వు నవ్వేసి కొంచెం ముందుకు వెళ్ళి కూచున్నాడు.

అప్పుడు అతను శాస్త్రీయ సంగీతం ఎంత బాగుంటుందో, తనకి సంగీతం తెలిసిపోతూందో, ఆవిడ ఫామ్‌లోకి వచ్చేసిందో తర్కించడం లేదు.

"ఎవరూ....రా....దసా.... దసగరిసా

అయితే అమ్మాయిని పురిటికి తీసుకు రారన్నమాట...."

లేదండీ. మా అల్లు....రం...."

గాగగాగరిరిగ ఆ........ఆ..."

"అవేనా సంగతులంటే."

"కాదు. కీర్తనలోని ఒక పదం మళ్ళీ మళ్ళీ పాడుతుంది చూడు అదా సంగతి ఇది స్వరకల్పన.

"సంగతు లింకేం వుండవా?"

"వుంటాయి. అవి ఉత్తరాల్లో వ్రాసుకుంటారు."

రాజారావుకి చెడ్డకోపం వచ్చింది. తల్లీ. మీరు సంగీతం వినడానికి వచ్చేరా?" అని అడగబోయి విసురుగా లేచి గబగబ ముందుకి వెళ్లి స్టేజికి ఓ ప్రక్కగా నిలబడ్డాడు.

"ఎవరూరా" అని ఆవిడ వదిలేసింది. వైలినిస్టు అందుకున్నాడు. ఆవిడ వేసిన స్వరాలు గుండెల్లో ధ్వనిస్తున్నాయి. అతని వేళ్ళు పదాలు పలుకుతున్నట్లున్నాయి.

ఆ గాయకురాలు ఎంత హృదయానికి హత్తుకునేట్టు పాడిందో ఆ వైలిన్‌ని అతనంత గొప్పగా వాయిస్తున్నాడో.

"రేయ్".... ఆంజనేయులు ఎప్పుడొచ్చేడో రాజారావుని మోచేతో పొడిచి యికిలిస్తూ మొదటి వరసలో కూర్చున్న కొత్త లెక్చరర్ కామేశ్వరరావుని చూపించేడు.

ఆయన్ని గుర్తించడానికి క్షణం పట్టింది. ఇరవై రోజుల క్రితం బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెస్‌తో. పాండ్స్ ఫేస్‌తో. అమెరికన్ జాకట్‌తో, టైట్ పాంట్‌తో రుసరుస లాడుతూ క్లాసు వదిలేసిన కామేశ్వరరావుకీ—

ఈ చెదిరిన జుట్టుతో. మొహాన చిన్న విభూతిరేఖతో. రెండు సైజులు పెద్దదయిన జుబ్బాతో నేలమీద పద్మాసనంవేసి కూచున్న కామేశ్వరరావుకి పోలికే లేదు.

"మరో పట్టు పడదాఁ పేమిటి?" అన్నాడు అంజి కిళ్ళెగరేస్తూ.

"ఇక్కడా?" — ఔచితిని గూర్చిన ఆలోచన వచ్చింది రాజారావుకి.

వైలిన్, మృదంగం ఛాన్సులు అయిపోయాయి కాబోలు గాయని మరొకమారు "ఎవరురా" అని ముగించింది.

రసజ్ఞులూ, కానివారూ చప్పట్లు కొట్టేరు.

ఆంజనేయులు రాజారావు చేయి పట్టుకు లాక్కుంటూ పోయి క్రొత్త మేష్టారి దగ్గిర కూచున్నాడు. రాజారావుకి కూడా చోటుచేసి చూపుతూ.

ఆయన వాళ్ళిద్దర్నీ చూసి మందహాసం చేశారు. అది మనోహరంగా ఉంది.

"సంగీత జ్ఞానము....భక్తి....వినా...."

"ఇదేరాగం సార్" — అంజి రాజారావు భుజమ్మీదుగా ఒరిగి కామేశ్వరరావుని ప్రశ్నించేడు.

"ధన్యాసి"

"ఓహో."

"సంగీత జ్ఞానమూ."

"ఏ తాళఁవండీ."

"ఆడితాళం. కాని తెలియకపోతే వేయద్దు_"

"మరి మీరు వేస్తున్నారు కదండీ."

ఒరేయ్. నువ్వు నోరు మూసుకుని కూచోకపోతే వెళ్ళిపో."

ఆంజనేయులు తలుపూతూ తాళం వేయడం మొదలెటాడు.

"భృంగినపేశ సమిరజ...."

ఈ సారి కామేశ్వరరావే ఆంజనేయుల్ని పిలిచాడు.

రాజారావు కూడా అటు తిరిగాడు. కామేశ్వరరావుగారు అతి నెమ్మదిగా అన్నారు. "కావలిస్తే నేనూ కూడా తాళం వేయడం మానేస్తాను. తప్పుగా వేస్తే పాడేవాళ్ళకి కష్టం" అని.

రాజారావు ఆంజనేయుల్ని వెళ్ళిపోమన్నాడు. ఆ సతాయింపులు భరించలేక అతను వెళ్ళిపోయాడు.

"న్యాయా....న్యాయ....ము....లు తెలుసును.... జగములు...." తనకు తెలియకుండానే పదం హృదయాన్ని తాకుతోంది.

తదనుగుణంగా హృదయం స్పందిస్తోంది.

"...షడ్రిపుల...జయించే..."

ఆ కీర్తన పూర్తయేసరికి రాజారావు గుండెల్లో పట్టినట్టయింది. ఆ తర్వాత ఆమె కొన్ని మీరా భజనలు, ఓ జావళీ పాడి కచేరి ముగించింది.

రాజారావు టైము చూసుకున్నాడు. ఒంటిగంటయింది. సాపాసాలు పాడే సభలో తానింతసేపు కూచోగలడని ఎవరేనా పందెం వేసినా నమ్మి వుండేవాడు కాదు.

"మంచి విద్వత్ ఉంది." రాజారావు ఆ శబ్దంవచ్చినవేపు చూశాడు. కామేశ్వరరావు తన పక్కనే నడుస్తున్నాడు.

"ఏఁవండీ?" అన్నాడు రాజారావు.

"మంచి కళ వుంది ఆవిడ దగ్గిర."

రాజారావుకి కళ ఏఁవిటో, విద్వత్తేవిటో తెలీలేదు. ఇందాకటినుంచి తనని వేధిస్తున్న ప్రశ్న వెలికితీశాడు.

"పాట పాడేవాళ్ళు ఎందుకండీ అలా మొహం వికృతంగా పెడతారు?" కామేశ్వరరావు చిన్నగా నవ్వేడు. "మొహం ఎలావున్నా ఇంతసేపు కూచోగలిగావుకదా సంగీతానికి అనుభూతి ప్రధానం. అనుభూతి ప్రకటనలోముఖం ఒకఅంగం. గాయకులేదో విపరీతమైన అంగ విన్యాసం చేస్తున్నారని మనం అనుకుంటాం కాని అది వాళ్ళ రసానుభూతికి భావప్రకటనకీ అనుగుణంగానే ఉంటుంది. అంతెందుకు, ఒక్క పెదిమలు మాత్రమే కదలిస్తూ పది వాక్యాలు చెప్పడానికి ప్రయత్నించు అతి సాధారణమైన సంభాషణ చేస్తున్నపుడే మనం కళ్ళు, చేతులూ తిప్పుతుంటాం కదా నాభిహృన్నతి కంఠ రసనానాసాది స్థాయీ భేదాలతో ద్వాదశ స్వకృతి భేదాలతో నాదం వెలువడాలంటే ఎంత కృషి కావాలి. కొందరు అతి చేస్తారనుకో, కాని ఈ అతి చేయడం అన్నది ఒక్క గాయకులకే అన్వయించి హేళన చేయడం అనవసరం.

శాస్త్రరీత్యా కొన్ని నియమాలున్న మాట నిజమే ..శ్రోతల దృష్టిని గానంనుండి మళ్ళించే ఏ చేష్టగానీ నిషిద్ధమే. అలాగే శిష్యప్రశిష్యులు ప్రచారం చేయవలసిన స్వీయ రచనలు సభలలో గానం చేయడం కూడా ఒక విధంగా అనౌచిత్యమే. కాని ఇటువంటి నియమాలెవరు పాటిస్తారిప్పుడు? శాస్త్రబద్ధమైన సంగీతం కన్నా సినిమా సంగీతమే చాలా మందికి నచ్చుతున్న ఈ రోజులలో ఓమోస్తరు అభిరుచి ఉన్నవాళ్ళు ఓ గుప్పెడు స్వర కల్పనలతో, చిమతలకోయంత ఆలాపనతో ఏ సినిమాల్లోనో చొప్పించే త్యాగరాజకీర్తనలు మెచ్చుకునే చాలామంది — ఇటువంటి సంగీత సభల్లో పట్టుమని ఓ గంటసేపు కూచుని శ్రద్ధగా వినలేరు. ఇంతమంది కూచోలేదా అనకు. వాళ్ళలో ఎంతమందికి ఎంతసేపు ఆ గానంమిద దృష్టి అన్నది ప్రశ్న...."

"అరె" —రాజారావు ఆగడంతో కామేశ్వరరావు కూడా ఆగేడు.

"మాటల్లోపడి మా రూం దాటి చాలా దూరం వచ్చేశాఁవండీ. నేను వెనక్కి వెళ్తాను"—

"అలాగా. నేనూ గమనించలేదు. సరే. వెళ్ళు. చూడు చిన్నమాట మీ రూమ్మేటు ఆంజనేయులికి మేగ్నటిజం టెక్స్టుబుక్ ఇచ్చేను. అది రేపు తెచ్చి యిచ్చేయమని చెప్తావా?"

"అలాగేనండీ. రేపు కాలేజీకి తెస్తాడు"— రాజారావుకి తానన్న దేవిఁటో అనేసింతర్వాత తెలిసింది. ఆ మాటే ఆయన అడిగారు "రేపు కాలేజి అంటున్నావు. సమ్మె విరమించేరా?"

"ఆఁ" అన్నాడు రాజారావు త్వరత్వరగా వెళ్ళిపోతూ. కామేశ్వరరావు రాజారావు వెళ్ళినవేపు రెండు క్షణాలు చూసి తన యింటివేపు నడక సాగించేడు.

తారాస్థాయి నిద్రలో వున్న ఆంజనేయుల్ని లేపి "ఒరేయ్ ఈ స్ట్రైకులూ, గట్రా నాకు నచ్చలేదు. రేపట్నుంచి కాలేజీకి పోదాం" అన్నాడు రాజారావు.

"ఓహ్నాయినా, నీ కోసఁవే మేం అందరం సమ్మె చేస్తున్నాం ఇప్పుడాయన క్షమాపణ ఇచ్చుకున్నాడా — నువ్వు మందు పుచ్చుకున్నావా" — మంచం నడిమధ్యన పద్మాసనం వేసి ప్రశ్నించేడు ఆంజనేయులు.

రాజారావు లుంగీ చుట్టుకుని మంచం మీద వాలిపోతూ "ఈ రోజు రాజావారు కులాసాగా ఉన్నారు. అంచేత మనమే వారిని మన్నించేశామ్" — అన్నాడు గోడవేపు తిరిగి.

★

## గాథావళి-352

# "స్టార్క్ వుంది"

అమెరికా ప్రెసిడెంట్ జాన్ కెనెడీ తల్లి 'రోజ్ కెనెడీ' మిక్కిలి వ్యక్తిత్వం కల వ్యక్తి. వినయ విధేయతలుగల ఆవిడ. తొమ్మండుగురు పిల్లలతో ఆ యిల్లు ఎప్పుడూ కేకలతో, పెడబొబ్బలతో సందడిగా వుండేదట. ఇంట్లో చాలామంది పిల్లలు వున్నందున ఒక పెద్ద పుస్తకం పెట్టుకొని ఎవరికే తేదీన జ్వరం వచ్చింది ఎవరికి ఏ తిండి ఎదేది రాసుకునేది. ప్రతిబిడ్డనూ ప్రత్యేక శ్రద్ధతో చూసేది. చాలా ఏళ్ళ తరువాత ఆమెను చూసిన "ఒక బంధువు ఆమె తొమ్మండుగురి పిల్లల తల్లి" అని తెలిసి మళ్ళీ ఒకసారి ఆమె సుందర విగ్రహాన్నుచూసి విస్తుబోయి, పక్కనున్న నన్ను "స్టార్క్ వుంది" అని నాకు ఈవేళ నమ్మకం కుదిరింది! అన్నాడు. (పశ్చిమ దేశాలలో పిల్లలు "అమ్మా, నేనెక్కడనుండి వచ్చాను?" అంటే "బంగారు కొంగ తెచ్చిందని" చెబుతారు వారు.) ఆమె అంత క్రమశిక్షణతో పెంచింది కనుకనే వారు అంత మేధావులైనారు.

మల్లాది విజయకుమార్

